## అపోలో ఆస్పత్రిలో

# ఇరాక్ యువతికి ప్లాస్టిక్ సర్జరీ



సర్జరీ తర్వాత

ఆన్‌లైన్, సిటీబ్యూరో: బాంబు దాడిలో గాయపడిన ఇరాక్‌కు చెందిన ఓ యువతికి అపోలో ఆస్పత్రిలో ప్లాస్టిక్ సర్జరీ చేసి కొత్త రూపురేఖలు తీసుకు వచ్చారు. దాదాపు తొమ్మిది గంటల పాటు శస్త్ర చికిత్సలు అందించి పూర్వ స్థితికి తీసుకు వచ్చినట్లు మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అపోలో ఆస్పత్రి ఫేసియల్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ దెబ్రజ్ షోం వివరించారు. ఏడాది క్రితం ఆమె అందగత్తె. దురదృష్టవశాత్తూ బాంబు దాడిలో ఆమె ముఖానికి తీవ్రంగా గాయాలు కావడంతో దవడ, ముక్కు, చెంపల్లో ఉండే ఎముకులు విరిగిపోయాయి. ఒక కన్ను పూర్తిగా దెబ్బతింది. దీంతో ఆమె రూపరేఖలు పూర్తిగా మారిపోయాయి. ఎన్నో ఆస్పత్రులు తిరిగినా ఫలితం కనిపించలేదు. అపోలో ఆస్పత్రికి వచ్చిన ఆమెను పరీక్షించి ప్లాస్టిక్ సర్జరీ చేసుకోవాల్సిందిగా సూచించామని డాక్టర్ దెబ్రజ్ షోం తెలిపారు. ఆమె సమ్మతించడంతో తొమ్మిది గంటల పాటు శ్రమించి ఆమెకు కొత్త రూపురేఖలు తీసుకువచ్చారు. దవడ, చెంపలు, కన్ను వద్ద, ముక్కుల్లో విరిగిపోయిన ఎముకలు అతికించి, కిందకు జారిన దవడను సరిచేశారు. దీంతో ఆమె పూర్వ స్థితికి వచ్చిందని డాక్టర్ దెబ్రజ్ షోం తెలిపారు.